

అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

08 పేజీలు | మంగళవారం 14 నవంబర్ 2023 | www.navatelangana.com

అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు

- బీఆర్ఎస్ హామీలను అమలు చేయడంలో విఫలం
- ఎల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్

8లో...



ప్రత్యేక మేనిఫెస్టోతో బోధన్ అభివృద్ధికి కృషి చేస్తా

- ఓటర్లు బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించాలి
- బోధన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- బోధన్ బీఎస్పీ అభ్యర్థి ఎం.అమర్‌నాథ్ బాబు

8లో...



అమ్మా.. ఆశీర్వదించు..

- తల్లికి పాదాభివందనం చేసిన జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-జుక్కల్

'అమ్మా.. ఆశీర్వదించు..' అంటూ జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తల్లికి పాదాభివందనం చేశాడు. సోమవారం తన స్వగ్రామమైన మండలంలోని డోన్గాం గ్రామంలో ఉంటున్న తల్లివద్దకు గ్రామానికి ప్రచారానికి వచ్చిన సందర్భంగా తల్లి నాగమ్మకు పాదాభివందనం చేశాడు. తాను గెలించేందుకు ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా కొడుకు రాజకీయ ఎదుగుదలను చూసి ఆప్యాయంగా కౌగిలించుకున్నారు తల్లి నాగమ్మ. ఈ సందర్భంగా ఆమె షిండేకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం గ్రామస్తులు, మిత్రులు, పార్టీ నాయకులతో కలిసి పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీలుపటేల్, సాయాగౌడ్, మాదారావ్ దేశాయి, చిన్నఎడ్గి శివాజీ పటేల్, లొంగన్ సదుపటేల్, విరుపటేల్, జుక్కల్ రాజు, వాగ్రే రమేష్, బొల్లిగంగాధర్, విండో చైర్మెన్ శివానంద్, మాజీ చైర్మెన్ రాజుపటేల్, సర్పంచులు జుక్కల్ బొంపెలి రాములు, బస్వాపూర్ రవిపటేల్, నాగల్ గావ్ కపిల్ పటేల్, డోన్గాం కళావతి తదితరులు పాల్గొన్నారు.



తల్లికి పాదాభివందనం చేస్తున్న ఎమ్మెల్యే షిండే

ఉమ్మడి జిల్లాలో

34 నామినేషన్లు తిరస్కరణ

- నిజామాబాద్‌లో 26..
- కామారెడ్డిలో 13 నామినేషన్ల తిరస్కరణ..

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఉమ్మడి జిల్లాలో 34 నామినేషన్లు తిరస్కరణ గురైనట్టు ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు సోమవారం తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 26 తిరస్కరణకు గురయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. కామారెడ్డి జిల్లాలో 13 నామినేషన్లు తిరస్కరించినట్టు కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు.

నిజామాబాద్‌సిటీ : జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దాఖలైన నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ సోమవారం నిర్వహించినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ సందర్భంగా 26 మంది అభ్యర్థులు దాఖలు చేసిన అన్ని సెట్ల నామినేషన్లు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయని వివరించారు.ఆరు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మిగతా 2లో...



మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

ఎల్లారెడ్డికి సీఎం కేసీఆర్

- ఈ నెల 15న రాక
- హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన అధికారులు



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఈ నెల 15వ తేదీన సీఎం కేసీఆర్ సభ నేపథ్యంలో సోమవారం ఆర్అండ్‌బీ డీఈ నారాయణ, ఎలక్ట్రికల్ డీఈ గణేష్ హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నునుగొండ శ్రీనివాస్, అరవింద్‌గౌడ్, రొడ్డోళ్ల గంగాధర్, పోచయ్య, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎమ్మెల్యే మాటలు నమ్మకండి

- కాంగ్రెస్ అభ్యర్థి తోట లక్ష్మీకాంతారావ్

నవతెలంగాణ-జుక్కల్

స్థానిక ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాటలు నమ్మవద్దని జుక్కల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోట లక్ష్మీకాంతారావ్ అన్నారు. సోమవారం జుక్కల్ మండలంలోని కేమ్రాజ్ కల్లాలిలో స్థానిక గ్రామ సర్పంచ్ కులకర్ణి రమేష్ దేశాయి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ప్రచారం చేపట్టారు. మొదటగా గ్రామ పోలిమేర బారడి పోచమ్మ గుడి వద్ద గ్రామ పెద్దలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు భారీగా వచ్చారు. పూలమాలలలో డప్పు, వాయిద్యాల మధ్య గ్రామానికి ఆహ్వానించారు. కుర్మసంఘం వారు సాంప్రదాయంగా గొంగడి, గొర్రెను ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతారావ్ మాట్లాడుతూ.. గత పదిహేను సంవత్సరాలుగా అబద్ధాలు చెప్పి మభ్యపెట్టి ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే షిండేకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇబ్బందులుండవని అన్నారు. కార్యక్రమంలో కల్లాలీ గ్రామ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల తాజా, మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న లక్ష్మీకాంతారావు

దీపావళి సంబురాలు



8లో...

నవతెలంగాణ-విలేకరుల బృందం

దీపావళి పండుగను కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం లక్ష్మిపూజ చేపట్టి.. టపాసులు పేల్చారు. సోమవారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

నేడు రెడ్డిపేటకు రేవంత్‌రెడ్డి రాక



నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేటకు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మంగళవారం రానున్నారని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో భాగంగా రెడ్డిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రేవంత్‌రెడ్డి అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

ఉమ్మడి జిల్లాలో 34 నామినేషన్లు తిరస్కరణ

-మొదటిపేజీ తరువాయి

ఆరు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 128 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, స్క్రూటినీలో 26 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 102 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని అన్నారు. ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 21మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని కలెక్టర్ తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో 15మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, 8మంది నామినేషన్లు తిరస్కరించబడ్డాయని అన్నారు. బాన్సువాడ సెగ్మెంట్లో 17మంది అభ్యర్థులవి చెల్లుబాటు కాగా, ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ అయ్యాయని వివరించారు. నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్‌లో 23మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, 8మంది అభ్యర్థులవి తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 17 మంది అభ్యర్థుల నామపత్రాలు చెల్లుబాటు అవగా, ఒకరి నామినేషన్ తిరస్కరించబడిందని అన్నారు. బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 9 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని, ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని కలెక్టర్ వివరించారు.

8 నామినేషన్ల తిరస్కరణ..

బోధన్ : అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజాగౌడ్‌కు అభ్యర్థులు అందించిన నామినేషన్లపై సోమవారం అధికారులు పరిశీలన చేశారు. వాటిలో ఎనిమిది నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజాగౌడ్ తెలిపారు. మొత్తం 23 నామినేషన్లు రాగా అందులో 8మంది స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. ఆమోదించిన నామినేషన్లలో అమర్‌నాథ్ బాబు బిఎస్పీ పార్టీ, మహమ్మద్ షకీల్ అమీర్ బీఆర్ఎస్ పార్టీ, మోహన్‌రెడ్డి బిజెపి పార్టీ, పి.సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ, దేవర్ల నాగరాజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, పసుపులేటి గోపి కిషన్ శివసేన పార్టీ, మురళి శ్యామ్ ధర్మసమాజ్ పార్టీ, మోసిన్ ఎంసిపిఐ పార్టీ, రజిత వాణి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, ఎండి శార్జిల్ ఫర్వేజ్ ఆల్ ఇండియా మజ్లిస్ ఈ ఇంక్లాబ్ ఈ మిలాట్ పార్టీ, హనుమాజీ గోపాల్‌రెడ్డి అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ, షేక్ జలీల్ స్వతంత్ర అభ్యర్థి, జునైద్ ఆహ్మద్ ఖలీల్, సయ్యద్ అస్గర్ స్వతంత్ర అభ్యర్థి, సుదర్శన్ రాజ్ ఆకులపల్లి స్వతంత్ర అభ్యర్థులుగా ఈ నామినేషన్‌లు ఆమోదించబడ్డాయి. అలాగే తిరస్కరణకు గురైన వాటిలో సింగడి పాండు బీఎస్పీ, గైని రాములు ఇండియా ప్రజాబంధు పార్టీ, సుదర్శన్‌రెడ్డి డెమ్ కాంగ్రెస్ పార్టీ, తోడే సుదర్శన్ యుగ తులసి పార్టీ, గంధం రాజేష్ స్వతంత్ర అభ్యర్థి, పి.నవీన్ కుమార్ స్వతంత్ర అభ్యర్థి, ఎండి హర్షద్ పాషా స్వతంత్ర అభ్యర్థి, ఎండి యూసుఫ్ స్వతంత్ర అభ్యర్థిగా వేసిన నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా 13 నామినేషన్ల తిరస్కరణ..

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 95 మంది అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు చేయగా అందులో నుంచి 13 మంది నామినేషన్లు తిరస్కరించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో అత్యధికంగా కామరెడ్డి నియోజకవర్గం నుండి 58 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా అందులో నుండి ఆరుగురిని స్క్రూటీలో తొలగించినట్లు ఆయన తెలిపారు. 52 మంది ప్రస్తుతం బరిలో ఉన్నారన్నారు. జుక్కల్ నియోజకవర్గానికి 23 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా అందులో నుండి ఐదుగురిని రిజెక్ట్ చేశామని, 18 మంది ప్రస్తుతం బరిలో ఉన్నారన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 14 నామినేషన్లు దాఖలు కాగా రెండు నామినేషన్లు తిస్కరణకు గురయ్యాయి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 82 మంది బరిలో ఉన్నారన్నారు.

జుక్కల్ అసెంబ్లీలో ఆరు నామినేషన్ల తిరస్కరణ..

మద్నూర్ : జుక్కల్ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా పోటీ చేసేందుకు మొత్తం 28 మంది 50 నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన కార్యక్రమం సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనుచౌదరి చేపట్టారు. నామినేషన్ల పరిశీలనలో మొత్తం ఆరు నామినేషన్లు తిరస్కరించినట్టు ఎన్నికల అధికారి తెలిపారు. 1. శోభావతి బిఆర్ఎస్, 2.గంగాధర్ సౌదాగర్ కాంగ్రెస్, 3.రేవన్ సర్దేవార్ బిజెపి, 4.రాజు యుగ తులసి పార్టీ, 5.రాజశేఖర్ గైని భారత చైతన్య యువజన పార్టీ, 6.కామ్లే నాందేవ్ ఇండిపెండెంట్ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించినట్టు ఎన్నికల అధికారి తెలిపారు. మిగతా అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగానే ఉన్నట్లు అధికారి తెలియజేశారు. నామినేషన్ల పరిశీలనలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎండీ ముజీబ్, నామినేషన్ల దాఖలు చేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ పరిశీలనలో ఉత్కంఠ..

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో మొత్తం 28 మంది తమ నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన లక్ష్మి కాంతారావు నామినేషన్ పట్ల పోటీ అభ్యర్థులు ఆయన కుల ధ్రువీకరణ ఎస్సీ కాదంటూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముందర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. నామినేషన్ల దాఖల కార్యక్రమం ఈనెల 10వ తేదీతో ముగిశాయి. ఈనెల 13వ తేదీ సోమవారం నామినేషన్ల పరిశీలన చేపట్టారు. కాగా కాంగ్రెస్ అభ్యర్థి కుల ధృవీకరణ పట్ల ఏం జరుగుతుందోనని ఉదయం 11 గంటల నుంచి ఉత్కంఠగా ఎదురు చూడగా చివరికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రంలో దాఖలు చేసిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం సరైందేనని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌదరి ఐఏఎస్ స్పష్టం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని సిద్ధ రామేశ్వరనగర్ గ్రామంలో చాకలి రాంబాయి అనారోగ్యంతో సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అంత్యక్రియల నిమిత్తం స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ చేత బాధిత కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రమేష్, నర్సింలు, శ్రీనివాస్, భూమలింగం, సిద్ధ రాములు, ప్రభాకర్, బలరాం, నవీన్, తిరుమల్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో యువత చేరిక

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో బిజెపి, బిఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ పార్టీల నుంచి యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోబిన్‌ఖాన్, ఇంచార్జ్ అంతిరెడ్డి రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జి.సాయిరెడ్డి, ధనుంజయ్, సాయిబాబాగౌడ్, ఇందిరా దేవి, గంగాగౌడ్, లచ్చేవార్ నితిన్, వెంకట్‌రెడ్డి, కె.శ్రీనివాస్, కొండలవాడి శేఖర్, సగ్గు వెంకటి, ఆసాని వేణు, హైమద్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని పోచారం గ్రామానికి చెందిన పాక్రే నారాయణ ఆదివారం జుక్కల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మహేందర్ రెడ్డి, శాంతాపూర్ సర్పంచ్ వెంకటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, నాగిరెడ్డి, హైమద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని రైతులు ఓడించాలి

నవతెలంగాణ-దోమకొండ

తెలంగాణ రాష్ట్రంలోని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి రైతులు, ప్రజలు గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గండ్ర మధుసూదన్‌రావు, ఎంపీపీ శారదా నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు సరిపోతుందని ఎన్నికల ప్రచారం బహిరంగ సభలలో మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు.

తెలంగాణ రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, కామారెడ్డి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవంత్‌రెడ్డిని ఎన్నికలలో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రైతులకు చిన్న కారు సన్న కారు రైతులకు మూడు గంటల కరెంటు అనడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, సిడిసి చైర్మన్ నర్సయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కుంచాల శేఖర్, ఎంపీటీసీ నిమ్మశంకర్, మాజీ ఎంపిటిసి నల్లపు శ్రీనివాస్, రైతుబంధు మాజీ అధ్యక్షుడు నర్సారెడ్డి, వార్డుసభ్యులు బొమ్మర శ్రీనివాస్, బుర్రి రవి, సాయిరెడ్డి, కోఆప్షన్స్ సభ్యులు షమ్మీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

డీసీఎం ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-బిచ్కుంద



మద్యం మత్తులో అతివేగంగా వస్తున్న డీసీఎం ఢీకొనడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకుడు తీవ్ర గాయాలపాలై మృతి చెందాడు. మృతుడు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రాథోడ్ నవీన్ (20) తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ పోయించడానికి ఆదివారం సాయంత్రం వెళుతుండగా ఎదురుగా వస్తున్న డీసీఎం అతివేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడిన రాథోడ్ నవీన్‌ను బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి రాథోడ్ నవీన్ మృతి చెందాడు. డీసీఎం డ్రైవర్ మద్యం సేవించి డీసీఎం నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందనీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని డీసీఎంను, డ్రైవర్‌ను అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తల్లి రాథోడ్ సుబ్బాబాయ్ ఫిర్యాదు మేరకు రుద్రూర్ మండలం సులేమాన్ ఫారం గ్రామానికి చెందిన డీసీఎం డ్రైవర్ సిద్ధంశెట్టి సంతోష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మురళి తెలిపారు.

బోధన్ నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగరవేస్తాం

- **బీఎస్పీ అభ్యర్థి అమర్‌నాథ్ బాబు**

నవతెలంగాణ-రెంజల్

బోధన్ నియోజకవర్గంలోని ప్రజలు బి.ఎస్.పి పార్టీని ఆదరిస్తున్నారని, బోధన్‌లో రాబోవు ఎన్నికల్లో ప్రథమ, ద్వితీయ స్థానంలో బీఎస్పీ నిలుస్తోందని అమర్‌నాథ్ బాబు స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ షకీల్ ఆమీర్ గుణగణాలను తెలుసుకోవడానికి, సీఎం కేసీఆర్‌కు వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన నేర చరిత్రలన్నీ సీఎం కేసీఆర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. గత పది సంవత్సరాలుగా నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ హయాంలో సైతం నియోజకవర్గ ప్రజలకు అన్యాయమే జరిగిందని ఆయన అన్నారు. మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన ఆయన బీఎస్పీ పార్టీకి జనాదరణ విపరీతంగా వచ్చిందన్నారు. ఆయన వెంట బోధన్ నియోజకవర్గం ఇంచార్జ్ పాండు, జిల్లా అధ్యక్షులు గణేష్, శ్రీనివాసరావు, బీఎస్పీ బాధ్యులు సంజీవ్, ఎడపల్లి మండల బాధ్యులు రాధాకృష్ణ తదితరులున్నారు.



మాట్లాడుతున్న అమర్‌నాథ్‌బాబు

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కామారెడ్డి


కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్‌కు చెందిన విగ్నేష్ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో చదువును మానివేయడంతో విషయం తెలుసుకున్న ఎస్సార్ ఫౌండేషన్ అధినేత సుభాష్‌రెడ్డి అతనికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. అడ్లూర్‌కు చెందిన విగ్నేష్ (ఎంసెట్) సీటు వచ్చింది. కొన్ని రోజులు కాలేజీకి వెళ్లి తన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులుండటంతో అది గ్రహించి కాలేజీకి వెళ్లడం మానేశాడు. ఈ విషయాన్ని ఎస్సార్ ఫౌండేషన్ (సుభాష్‌రెడ్డి) తెలుసుకొని వారి చదువు కోసం సోమవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎం.పి.పి రవీందర్‌రెడ్డి, జనగామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, నీల స్వామి, నారాయణ రెడ్డి, చాట్ల భాబు తదితరులు పాల్గొన్నారు.

పోసానిపేట శివాలయంలో అన్నదానం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేటలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం అన్నదాతగా మురళీ దంపతులు, అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీతో కలిసి నిర్వహించగా, సందర్శకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బతుకు పోరులో బాల్యం



- నేడు జాతీయ బాలల దినోత్సవం
- నేటికీ బాలకార్మికులుగా..

నవతెలంగాణ-ఆర్మూర్

నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు ఓ మహనీయుడు.. కానీ నేటి బాలలు ఎంతోమంది బాల కార్మికులుగా మారాల్సిన పరిస్థితి నెలకొంటుంది ..ఎన్నికలు వస్తున్నాయి..... పోతున్నాయి.... నాయకుల హామీలు హామీలుగానే మిగిలిపోతున్నాయి. నేడు బాల కార్మికులు ఎందరో బిక్షటన చేస్తూ కాలం విలదీస్తున్నారు. నెహ్రూ జన్మదినం సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నవ తెలంగాణ కథనం....

1954లో కృష్ణ మీనన్ యూనివర్సిటీ అన్న విషయాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రతిపాదించారు. యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ప్రతిపాదనను డిసెంబర్ 14, 1954లో ఆమోదం తెలిపింది. ఆ రోజున ప్రపంచ బాలల మధ్య సోదర భావం పెంపొందించే అవగాహన దినంగా భావించాలని సూచించారు. కాలక్రమేనా నవంబర్ 20,, 1959 నా బాలల హక్కులకు గుర్తింపు ఇచ్చారు.

బాలకార్మికులుగానే..

మన దేశంలో జవహర్లాల్ నెహ్రూ పిల్లలపై ఉన్న ప్రేమకు గుర్తుగా ఆయన జన్మదినం రోజున బాలల దినోత్సవం జరుపుకున్నారు ...14 సంవత్సరాల వయసులోపు బాలలను పనిలో పెట్టుకున్న యజమానులకు జరిమానా, జైలు శిక్ష విధిస్తారు.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం సంబంధిత అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేపడుతున్నారు.. బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమం నామమాత్రంగా సాగుతుండడంతో వారి సంఖ్య పెరిగిపోతుంది. చిద్రమవుతున్న బాల్యాన్ని తట్టి లేపే భారత దేశానికి అసలైన వారసులను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ఎక్కడ చూసినా వీధి బాలలు.. బావి భారత పౌరులు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు. బాలలను బడిబాట పట్టించాల్సిన అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో వారి బతుకులు కాగితాలకి పరిమితమవుతున్నాయి. బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడానికి ఉన్నతాఅధికారులు సంబంధిత అధికారులకు పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్న అప్పటికి వాటిని భేఖాతర్ చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెట్టకపోవడంతో చాలామంది బాలలు వీధి బాలలుగా మిగిలిపోతున్నారు.

బాలల హక్కులు ఇవే..

రాజ్యాంగం లోని 39 ఎఫ్ అధికరణం కింద బాలలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందే హక్కు ఉంది. రాజ్యాంగంలోని అనుకరణ 21 ప్రకారం బాలలకు చదువుకొనే హక్కును ప్రభుత్వం కల్పించింది. 6 నుంచి 14 ఏళ్ల మధ్య వయస్సు వారికి ప్రాథమిక ఉచిత విద్యను అందజేయాలి. రాజ్యాంగంలోని 39 ఈ అధికరణం కింద వయసుకు మించిన పనులకు పిల్లలతో చేయించకుండా రక్షణ పొందే హక్కు ఉంది. 45వ అధికరణం కింద శిశు సంరక్షణ హక్కు కల్పించారు. చిన్నపిల్లల సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం కోసం హక్కు కల్పించారు. 14 ఏళ్లలోపు బాల బాలికలతో ఎలాంటి పనులు చేయించకుండా 1986లో సెక్షన్ 3 ప్రకారం బాల కార్మిక నిషేధ చట్టం రూపొందించారు. ఈ చట్టాన్ని అతిక్రమించిన యజమానులకు ఏడాది వరకు గరిష్ట జైలు శిక్ష 20వేల జరిమానా విధించవచ్చు. తల్లిదండ్రులతో కలిసి బతికే హక్కు, తల్లిదండ్రులు విడిపోయిన అనుబంధాన్ని కొనసాగించే హక్కు, దేశం సరిహద్దులు దాటి చేరుకొని వారితో జీవించే హక్కు రాజ్యాంగం పిల్లలకు కల్పించింది.. గత కలెక్టర్‌గా పని చేసిన యోగిత రానా బడి ఈడు పిల్లలు బడి బయట ఉండకూడదని అందరూ చదువుకునేలా చూడాలని మండలాల రెవెన్యూ, మండల పరిషత్,, విద్యాశాఖ అధికారులతో సమావేశాలు వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి బాల కార్మిక నిర్మూలనకు కృషి చేశారు.

ఉమ్మడి జిల్లాల్లో...

నేడు ఉమ్మడి జిల్లాల్లోనూ బాల కార్మికులు వ్యాపార సంస్థల్లో, టీ కొట్టుల్లో, ప్రైవేటు సంస్థల్లో మెకానిక్ షాపుల్లో నూతన భవన నిర్మాణాల్లో కనిపిస్తూనే ఉన్నారు. కొందరైతే బిచ్చగాళ్లుగా మారి రోడ్ల వెంట అడుక్కుంటూ కనిపిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. జిల్లాలో వేలకు పైగా బాల కార్మికులు ఉన్నారు. జిల్లాల్లో ప్రత్యేకంగా రాజీవ్ విద్యా మిషన్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ విముక్తి కోసం ఉద్యమమే కొనసాగిన వ్యవస్థలో మార్పు రాలేదు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో నిఘా పెట్టకపోవడం, పర్యవేక్షణ పెట్టకపోవడంతో చాలామంది బాలలు వీధి బాలలు గనే మిగిలిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదిశగా చర్యలు చేపట్టి బాల కార్మికులు లేకుండా బడిలో చేర్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. బాల కార్మిక వ్యవస్థ సామాజిక సమస్య కాబట్టి దీని నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలి. ఎన్నికలలో పోటీ చేసే వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు సైతం బాల కార్మికులు లేని దిశగా కృషి చేయాలని పలువురు విద్యావేత్తలు కోరుతున్నారు.

విపక్షాలు పైరవీల పార్టీలు

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

దళితబంధు పథకం పవిత్రమైనదని, ఇలాంటి ఆలోచన దేశంలో ఇంత వరకు ఎవరూ చేయలేదని, దశల వారీగా దళితబంధు లక్ష్యం పూర్తవుతుందని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం బాల్కొండ మండలం కిసాన్‌నగర్, ఇత్వార్‌పేట్, జలాల్‌పూర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దళిత కుటుంబాలపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు దళితబంధు నిదర్శనమన్నారు. నాలుగు రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ, 18 రాష్ట్రాల్లో ఉన్న బీజేపీ దళితబంధు లాంటి పథకాన్ని ఎందుకు తేలేదని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ రుణమాఫీ జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. దళితబంధు, రుణమాఫీపై విపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన కోరారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో, బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్రలో లేవన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ పింఛన్‌ను పుట్టించిన కేసీఆర్‌ను మహిళలు కాపాడుకోవాలన్నారు. కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్, ఇరవై ఏండ్లు పాలించిన టీడీపీ, బీజేపీలు ఎందుకు ఇవ్వలేదో ఆలోచించలేదన్నారు. ఆ పార్టీలు ప్రజాపార్టీలు కావని.. పైరవీల పార్టీలు అని విమర్శించారు. జలాల్‌పూర్‌కు రూ. 90 లక్షలతో అదనపు లిఫ్టుతో సాగునీటి సౌకర్యాన్ని పెంచామన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు మళ్లీ వస్తాయన్నారు. తోట కాడ కాలువలో కాళ్లు పెట్టి పడుకున్న రోజులు, మందు సంచుల కోసం చెప్పులు లైన్‌లో పెట్టి పడ్డ కష్టాలు మరిచిపోగలమా అన్నారు. మళ్లీ కాంగ్రెస్‌ను తెచ్చుకుంటే ఈ కష్టాలను కూడా తెచ్చుకున్నట్టే నన్నారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి మాట్లాడుతూ.. రైతుల కోసం కేసీఆర్ చేస్తున్న కృషి రైతుల అనుభవంలో ఉన్నందున ఆయన్ను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ఎక్కువగా రైతుల మీదే ఉందన్నారు. బాల్కొండలో ప్రశాంత్‌రెడ్డి చేయించిన అభివృద్ధి పనులు తానెక్కడా చూడలేదన్నారు. జలాల్‌పూర్‌లో రైతు ఎర్ర గంగన్న కేసీఆర్ రైతులకు అందిస్తున్న సహాయాన్ని, అభివృద్ధిని మైకు అడిగి తీసుకుని మరీ వివరించాడు. ఊరి చెరువు కట్టపై సైకిల్ మీద పోవాలన్నా కష్టంగా ఉంటుండే.. కేసీఆర్ వచ్చాక చెరువు కట్టపై కార్లు నడుస్తున్నాయని చెరువులను బలోపేతం చేసిన తీరును వివరించాడు. కేసీఆర్ ఇస్తున్న కరెంట్‌తో రైతులం ఇంటి దగ్గరనే కంటి నిండా నిద్ర పోతున్నామన్నారు. బోనాలతో, వలగొడుగులతో ఘన స్వాగతం పలికారు. బాల్కొండ మండలం ఇత్వార్‌పేట్‌లో మంత్రి బీఆరెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేముల ప్రశాంత్‌రెడ్డి

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

- వడ్లను కళ్ళంలో పోస్తుండగా విద్యుత్ తీగలకు తాకిన ట్రాక్టర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాస కొత్తూర్ గ్రామంలో సోమవారం విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు సామ గంగాధర్(57) తన పొలంలో వరి కోతలను చేపట్టాడు. కోసిన వడ్లను గ్రామ శివారులో ఉన్న తన కల్లంలో ఆరబోసేందుకు ట్రాక్టర్‌లో తెప్పించాడు. ట్రాక్టర్ జాకిని పైకెత్తి వడ్లను కింద పోస్తుండగా ప్రమాదవశాత్తుగా ట్రాక్టర్ ట్రాలీ కరెంటు తీగలకు తగిలింది. దీంతో ట్రాక్టర్ నడుపుతున్న మారుతి కరెంటు షాక్‌తో కింద పడిపోయాడు. అది గమనించిన గంగాధర్ ట్రాక్టర్ ఆఫ్ చేయడానికి ప్రయత్నించడంతో కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడి భార్య అమృత దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. పోస్టుమార్టం కోసం మృత దేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు.



ఘనటాస్థలం వద్ద



బీసీల సమస్యలపై పోరాటం చేద్దాం

నవతెలంగాణ-ఆర్మూర్

బీసీల సమస్యలపై పోరాటం చేద్దామని ఎన్ఆర్ఐ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు ఎన్ఆర్ఐ ఉపాధ్యక్షులు గురాయి రాజేందర్ ఎనఆర్ఐ బెహరాన్ జక్రాన్ పల్లి మండల అధ్యక్షులు జగడం రవి ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఎన్ఆర్ఐ బెహరాన్ మండల కార్యదర్శిగా తీగల గంగాధర్‌ని అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఆర్ఐ అధ్యక్షులు ఉపాధ్యక్షుల వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని బిసి ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వారికి అండగా ఉంటానని గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బీసీ అధ్యక్షులు బట్టు స్వామి, ఉపాధ్యక్షులు గురాయి రాజేందర్, ఎన్ఆర్ఐ బెహరాన్ జక్రాన్ పల్లి మండల అధ్యక్షులు జగడం రవి, నాయుడు యాదవ్, ఎ.కైలాస్, వి.గోపి, పి .వినోద్ కుమార్,వంశీ, బీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం కమ్మర్పల్లి మండలం హాస కొత్తూర్ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం యువకులు, ఎస్సి సంఘం మహిళలు, వేల్పూర్ మండలం లక్కోరా గ్రామానికి చెందిన వింగ్స్ యూత్ యువజన సభ్యులు, నాగంపేట్ గ్రామానికి చెందిన మహిళలు మంత్రి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం ఏర్గట్ల మండలం తొర్తి గ్రామం నుండి బిజెపి సీనియర్ నాయకులు వేశాల సత్తయ్య, బిఎస్‌పి మండల అధ్యక్షులు జంబుక రాజన్న, పివైఎల్ నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి ఈర్గాల సృజన్, ఏర్గట్ల మండల పాస్టర్ల కార్యవర్గ సభ్యుడు జోసెఫ్, తొర్తి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ కండువాను కప్పుకున్నారు. భీంగల్ మండలం గోన్ గొప్పుల గ్రామం నుండి గొల్ల కుర్మా యువజన సంఘం సభ్యులు, వివేకానంద యూత్ సభ్యులు, ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామం నుండి కంఠం విఘ్నేశ్వర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.బీఆర్ఎస్‌లో చేరిన వార్డు సభ్యులు వేంపల్లి గ్రామ సర్పంచ్ జక్క మల్లు బాయి గంగాధర్, గ్రామ అధ్యక్షులు మల్లారి గంగాధర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ 8వ వార్డు సభ్యుడు మమ్మాయి గంగాధర్, 2వ వార్డు సభ్యుడు లావణ్య రాజేశ్వర్, ముప్కాల్ మండలం ఎస్టీ సంఘం ప్రధాన కార్యదర్శి సంగెం గంగారాం తిరిగి బిఆర్ఎస్ లో చేరారు. ఘర్ వాపసిలో భాగంగా పార్టీలోకి తిరిగి వచ్చిన నాయకులకు మంత్రి ప్రశాంత్ రెడ్డి కండువా కప్పి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు డైరెక్టర్ ఆకుల రాములు, లక్ష్మణ్ యాదవ్ యూత్ సభ్యులు, పిప్పెర గణేష్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పతి కోసం సతి ప్రచారం

- ఉప్లూర్‌లో సునీల్ కుమార్ సతీమణి దీప్తి ప్రచారం



ప్రచారం చేస్తున్న సునీల్‌కుమార్ సతీమణి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సతీమణి దీప్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలతో ముచ్చటిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జరగనున్న అభివృద్ధి, అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తన భర్తకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కేవలం రూ.500 కే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తుందని, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఒకసారి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సువిధలో వచ్చే దరఖాస్తులకు
సకాలంలో అనుమతులు జారీ చేయాలి

- రాష్ట్ర ఎన్నికల అదనపు సీఈవో లోకేష్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు తదితర వాటి కోసం సువిధ యాప్ ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించా లని రాష్ట్ర ఎన్నికల అదనపు సీఈఓ లోకేష్ సూచించారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లతో ఆయన జూమ్ మీటింగ్ నిర్వహించి కీలక సూచనలు చేశారు. సువిధ యాప్ ద్వారా వస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమతులు జారీ చేసేలా చొరవ చూపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1429 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే వాటిని పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా సి-విజిల్ యాప్‌లో వచ్చే ఫిర్యాదులపైనా సత్వరమే స్పందించాలని హితవు పలికారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి, మద్యం, నగదు పంపిణీ వంటి చర్యలకు పాల్పడినట్లు నిర్ధారణ అయిన వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ నెల 15న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఖరారు కానున్నందున, తదుపరి ప్రక్రియలను యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు అన్నివిధాలుగా సన్నద్ధం అయి ఉండాలని అన్నారు.

ముఖ్యంగా అభ్యర్థుల పేర్లు, వారికి గుర్తుల కేటాయింపులు, కమిషనింగ్ తదితర ప్రక్రియల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ నెల 18న ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసుకోవాలని, అలాగే పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్‌ను కూడా చేపట్టాలని అన్నారు. జూమ్ మీటింగ్‌లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఈడీఎం కార్తిక్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది శ్రీనివాస్, పవన్ , రషీద్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల అదనపు సీఈవో



పాల్గొన్న కలెక్టర్, అధికారులు

మాకు ప్రజలే బాస్

- కార్పొరేటర్‌గా గెలవలేని వ్యక్తితో డిబేట్ అవసరమా అని ప్రశ్నిస్తున్నారు
- కుల మతాల మధ్య చిచ్చుపెట్టి గెలవాలని చూస్తున్నారు
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా



మాట్లాడుతున్న బిగాల గణేష్‌గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే బాస్‌లని, గెలుపు ఓటములను నిర్ణయించేది ప్రజలేనని కార్పొరేటర్‌గా గెలవలేని వ్యక్తితో డిబేట్ అవసరమా అని, తమ పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారని డిబేట్ ఐటి దగ్గర, వైకుంఠ దామం వద్ద ట్యాంక్ బండ్ వద్ద పెడితే బాగుండేదని, గుడి దగ్గర పెట్టడం సరికాదని, గుడి పేరు చెప్పి రాజకీయాలు చేయనని, గుడికి తాను కట్టుబడి ఉన్నానని కుల మతాల మధ్య చిచ్చు పెట్టి గెలవాలని బిజెపి పార్టీ అభ్యర్థి ధనపాల్ సూర్యనారాయణ చూస్తున్నారని బీఆర్ఎస్ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అర్బన్ అభ్యర్థి బిగాల గణేష్ గుప్తా ధ్వజమెత్తారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మేము చేసిన అభివృద్ధి ప్రజల ముందుంచి ఓట్లు అడుగుతున్నామని అన్నారు. నాలుగు సారి ఎన్నికల్లో పోటీ చేస్తున్న-ఎప్పుడు ఇటువంటి రాజకీయాలు చూడలేదని తెలిపారు. చేతనైతే అభివృద్ధి చేయాలి -నువ్వేం చేస్తావో చెప్పాలి కానీ అనవసర ఆరోపణలు చేయకూడదని అన్నారు. డిబేట్‌లకు అనుమతి లేదని పోలీసులు నోటిసులు ఇచ్చారని తెలిపారు. చేసిన అభివృద్ధి గురించి చెప్పాను తప్ప ఎదుటి పార్టీ నాయకుల పేరు కూడా నేను తీయలేదని అన్నారు. బిజెపి పార్టీ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యరి అభివృద్ధిపై చర్చకు సిద్ధమా.. అని ప్రతి రోజు సవాల్ చేస్తే తాను సిద్ధం అని చెప్పానని తెలిపారు. చర్చ మినీ ట్యాంక్ బండ్, వైకుంఠదామం, ఐటి హాబ్ దగ్గర పెడితే చేసిన అభివృద్ధి కూడా ఆయనకు కనిపించేదని అన్నారు. గుడి దగ్గర చర్చకు రా.. అని సవాల్ చేశారని తెలిపారు. గుడి దగ్గర రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని అన్నారు. నిన్న రాత్రి పోలీసులు డిబేట్‌లకు అనుమతి లేదని శాంతి భద్రతల సమస్యలు వస్తాయని నోటీసులు ఇచ్చారని తెలిపారు. దీంతో డిబేట్‌ని రద్దు చేశామన్నారు. 2014, 2018 ఎన్నికల్లో చేసిన అభివృద్ధి పనుల డిజైన్‌లను కరపత్రాల్లో వేస్తే అవి రంగుల బొమ్మలు అని హేళన చేశారని తెలిపారు. చేతనైతే అభివృద్ధి చేయండి.. ఐటి హాబ్ తీసుకవచ్చి ఉద్యోగాలు ఇవ్వండి.. మినీ ట్యాంక్ బండ్ కట్టండి. ఇంకా ఏదైనా అభివృద్ధి చేయండి కానీ అవగాహన రాహిత్యం తో విమర్శలు చేయకూడదని అన్నారు. .నేను ప్రజలకు జవాబుదారిగా ఉంటాను.నన్ను గెలిపించింది వారే ప్రజలే నా బాస్ అని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్, మున్సిపల్ భవనం, వైకుంఠదామాలు నిర్మించామని అన్నారు. నిజామాబాద్ నగరం మరింత అభివృద్ధి కోసం, సంక్షేమం కొనసాగింపు కోసం మరొకసారి కారు గుర్తుకి ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, నుడ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవి చందర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, యెనుగందుల మురళి పాల్గొన్నారు.

బాజిరెడ్డిని గెలిపించుకుంటాం



సంజీవరెడ్డిని సన్మానిస్తున్న కులసంఘాలు, కాలనీవాసులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం(పీ) గ్రామానికి చెందిన మైనార్టీలు, శాస్త్రి నగర్ కాలనీ వాసులు, ఎస్‌సి కుల సంఘాలు నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎంఎల్‌ఏ బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలిపారు. బాజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని అన్నారని గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డిని మైనార్టీలు, శాస్త్రి నగర్ కాలనీ వాసులు సన్మానించారు. ఈసందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ మైనార్టీలకు ఇప్పటికే ప్రభుత్వం అన్ని విధాలా సౌకర్యాలు కల్పిస్తూ అన్ని పథకాలు వారికి అందేటట్లు ఎంఎల్‌ఏ కృషి చేశారని అన్నారు. శాస్త్రి నగర్ కాలనీ వాసులకు ఏ సమస్య తన దృష్టి కి తీసుకరావాలని సూచించారు. ప్రభుత్వం దళిత బంధు, గృహ లక్ష్మి, కల్యాణ లక్ష్మి వంటి పథకాలతో పేద వారికీ అండగా ఉందని, మళ్ళీ బాజిరెడ్డి గోవర్ధన్ గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకొందామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి, సొసైటీ చైర్మన్, ఎన్డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు బాబూమియ, రషీద్, శ్రీనివాసరెడ్డి, హన్మాండ్లు, దర్శన్, కిరణ్ గౌడ్, ప్రవీణ్, వినయ్,ఈగ లింగారెడ్డి, చిట్టి పండరి,యాదయ్య, మినయ్య, భూషణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థులకు నోటీసులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ బీఆర్ఎస్ , బిజెపి ఇద్దరు అభ్యర్థులు ఒకరిపై ఒకరు సవాళ్లు విసుర కోవడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సందర్భంగా అభ్యర్థులు బహిరంగ చర్చకు వెళితే శాంతి భద్రత లకు విఘాతం కలుగుతుందన్న నేపథ్యంలో పోలీసులు, బిజెపి అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ, బిఆర్ఎస్ అర్బన్ అభ్యర్థి గణేష్ బిగాలకు నోటీసులు అందజేశారు. ఇటీవల బీఆర్ఎస్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా విసిరిన సవాలును, బిజేపీ అభ్యర్థి దన్పాల్ సూర్యనారాయణ స్వీకరించి ఈనెల 13న బహిరంగ చర్చకు కంఠేశ్వర్ కు రావాలని బిజెపి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తకు సవాల్ విసిరారు. దీంతో పోలీసులు బహిరంగ చర్చకు వెళ్లొద్దంటూ.. సోమవారం ఉదయం ధన్పాల్, బిగాకు పోలీసులు నోటీసులు అందజేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బద్దం రమేష్ రెడ్డి, ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ కొమ్ముల రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలకేంద్రానికి చెందిన బిజేపి నాయకులు నాగరాజు, గంగామణి దంపతులు, హాసకొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గంగారెడ్డి, పురోషోత్తం, నర్సయ్య, వెంకట్, రమేష్, వీరితో పాటు మరో 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారెడ్డి, పాలెపు నరసయ్య, నల్ల గణేష్ గుప్తా, శివసారం గణేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




సునీల్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పలువురు

ఆర్మూర్‌లో గెలిచేది ఎవరో..?

- త్రిముఖ పోరు
- మహిళా ఓటర్లే అధికం
- ఉన్నత పదవులు అధిరోహించిన ఆర్మూర్, బాల్కొండ ఎమ్మెల్యేలు







నవతెలంగాణ-ఆర్మూర్

.ఉమ్మడి జిల్లాలలోనే ఆర్మూర్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. నామినేషన్లు దాఖలు చేయడం ముగిస్తుండడంతో పోరు ఉధృతం కానుంది. అధికార బీఆర్ ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ఆశన్న గారి జీవన్ రెడ్డి, పొద్దుటూరి వినయ్ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి నియోజకవర్గంలోని నందిపేట్ మాక్లూర్ ఆలూర్ డొంకేశ్వర్ మండలాల్లోని గ్రామాత్తో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన కలియ తిరుగుతూ ప్రచార జోరు పెంచారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత మంత్రి కేటీఆర్ సైతం పాల్గొని మరోసారి గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి సైతం హస్తంకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్మూర్ పర్యటనతో నేతల్లో జోష్ పెరిగింది. బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి సైతం ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రచారం చేస్తూస్తున్నారు.. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు సైతం వచ్చి ప్రచారంలో పాల్గొన్నారు.

రాజకీయ చైతన్యానికి వేదికగా ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలు

రాష్ట్ర రాజకీయాల్లోనే ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గ వర్గాలకు ప్రత్యేక చరిత్ర ఉంది. ఆర్మూర్ కేంద్రంగా రాజకీయాలు నిర్వహించిన నాయకులు ఉన్నత పదవులు అధిరోహించారు. 1952లా సోషలిస్ట్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన అర్గుల్ రాజారాం బిసి నాయకుడిగా రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు తెచ్చుకున్నారు కార్మిక నాయకునిగా ఎదిగిన టంగుటూరి అంజయ్య 1957, 1962లో నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. 1980 అక్టోబర్ నుండి 1982 ఫిబ్రవరి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు సైతం నిర్వహించారు.

ఉమ్మడి జిల్లాలోనే ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలు రాజకీయ చైతన్యానికి వేదికగా నిలిచాయి. బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం రాష్ట్రవ్యాప్తంగా పేరు సాధించి రాజకీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచింది.. మండలంలోని అంక్సాపూర్ గ్రామానికి చెందిన తుమ్మల రంగారెడ్డి 1962 సంవత్సరం కాంగ్రెస్ గుర్తుపై ఆర్మూర్ ఎమ్మెల్యేగా తొలిసారిగా గెలుపొందారు .అక్కడి నుంచి మరో రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు.. తుమ్మల దామోదర్ రెడ్డి 1999 లో తెలుగుదేశం, బిజెపి పొత్తులో భాగంగా మెట్పల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించి 2009 పీఆర్పీలో చేరి ఆ సమయంలోనే గుండెపోటుతో మరణించారు. 1978, 1983 ఎన్నికల్లో భీమ్‌గల్ మండలంలోని ముచ్కూర్‌కు చెందిన శనిగరం సంతోష్‌రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు.. 1985 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా బరిలో నిలిచిన ఏలేటి మైపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొంది రెండు సంవత్సరాల పాటు అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత 1989 ఎన్నికలలో శనిగరం సంతోష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు.1990-91 వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఆ తర్వాత ఆర్థిక శాఖ మంత్రిగా భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

ఎమ్మెల్యే, ఎంపీగా తండ్రికొడుకులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షునిగా పనిచేసిన వేల్పూర్ కు చెందిన ధర్మపురి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజకీయ అరంగేట్రం చేసి 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా నిజామాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.. ఆ తర్వాత రెండు సార్లు శాసన సభ్యునిగాను సేవలందించారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, వైయస్సార్ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించారు. ఢిల్లీలో సైతం తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సాధించారు. ఆయన కుమారుడు ధర్మపురి అరవింద్ 2019 పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా ఎంపీగా విజయం సాధించారు. ప్రస్తుతం కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నారు ..

అత్త, అల్లుడి మధ్యన పోటీ..

రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి బిజెపి నుండి పోటీలో ఉన్న ఏలేటి అన్నపూర్ణమ్మ స్వయాన మేనత్త ...అత్త అల్లుడి మధ్యనే పోటీ చర్చనీయాశం అయింది.

తెలంగాణ ఉద్యమం నుండి ప్రజలకు సేవలు అందిస్తున్న వేముల సురేందర్ రెడ్డి కుమారుడు వేముల ప్రశాంత్ రెడ్డి వేల్పూర్‌కు చెందిన వారు. 2014 తెలంగాణ రాష్ట్ర సమితి బాల్కొండ అభ్యర్థిగా జిల్లాలోని భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొంది మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా పనిచేశారు.

2018 లో మరో మారు గెలుపొంది రాష్ట్ర రోడ్లు భవనాలు గృహ నిర్మాణ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం బాల్కొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు. వేల్పూర్ కు చెందిన మాజీ మంత్రి మైపాల్ రెడ్డి భార్య ఏలేటి అన్నపూర్ణమ్మ బిజెపి బాల్కొండ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 1994 సంవత్సరంలో ఆర్మూర్ ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికై 2009లో రెండోసారి గెలుపొందారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉన్న ప్రస్తుతం బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

మిత్రులు ..నేడు ప్రత్యర్థులుగా

మండలంలోని కోమన్ పెల్లి స్వగ్రామానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డిలు మిత్రులుగా పలు వ్యాపారాల్లో గతంలో భాగస్వాములుగా పని చేశారు. నేడు ప్రత్యర్థులుగా ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో నిలబడుతున్నారు.

జాన్కంపేట స్వగ్రామానికి చెందిన ఆశన్న గారి జీవన్ రెడ్డి తెలంగాణ ఉద్యమం నుంచి బీఆర్ఎస్‌లో ఉన్నారు. 2004, 2018 ఎన్నికలలో ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షునిగా, పీయూసీ చైర్మన్‌గా కొనసాగుతూ ప్రస్తుతం బరిలో నిలిచారు.

1952 నుంచి 15సార్లు ఎన్నికలు

1952 నుంచి 20 18 వరకు 15 సార్లు నిర్వహించిన ఎన్నికల్లో ఒకసారి సోషలిస్టు పార్టీ, 8 సార్లు కాంగ్రెస్, మూడుసార్లు టిడిపి, మూడుసార్లు టిఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పొత్తులో భాగంగా శనిగరం సంతోష్ రెడ్డి రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

2014 ప్రత్యేక తెలంగాణలో నిర్వహించిన మొట్టమొదటి ఎన్నికలలో 20 18 రెండోసారి ఎన్నికల్లో జీవన్ రెడ్డి టిఆర్ఎస్ నుంచి గెలుపొందారు. నియోజకవర్గంలోని 96,404 మంది పురుషులు ఓటర్లుగా ఉండగా1,09,933 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. రాష్ట్ర రాజకీయాల్లోనే ప్రత్యేకతను సంతరించుకున్న ఆర్మూర్‌లో త్రిముఖ పోటీ నడుస్తుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ నాయకుల ప్రచార పోరు తీవ్ర రూపం దాల్చింది.

పాడే మోసిన ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-నందిపేట్

రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన గొంగటి సురేష్ అంత్యక్రియలో ఆర్మూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి పాల్గొని పాడెమోశారు. ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై తలకు బలమైన గాయం కావడంతో గొంకటి సురేష్ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. దీంతో సోమవారం విషయం తెలుసుకున్న అభ్యర్థి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులని పరామర్శించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మృతునికి నలుగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. ఆయన వెంట ఎంపిపి వాకిడి సంతోష్ రెడ్డి ,వైస్ ఎంపిపి దేవేందర్ మచ్చర్ల సాయిలు బీఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.



పాడె మోస్తున్న జీవన్‌రెడ్డి

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని వన్నెల్ (బి) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పసుపు రాజేశ్వర్, పసుపు చిన్న గంగారాం, భూమన్న, గొల్ల మోహన్, సుధాకర్, రాజేశ్వర్ మరో 20 మంది సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సునీల్ కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెలో చేరిన పలువురు

బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నిట్లో విఫలం

- ప్రజలను మభ్యపెట్టే రోజులు నేడు లేవు
- ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతం
- కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నింటిలో విఫలమైందని, నిరుద్యోగులకు ఎలాంటి లాభం చేకూర్చకుండా కల్వకుంట్ల కుటుంబం లబ్ధి పొందిందని, ఈ ఎన్నికల్లో సైతం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుందామనే రోజులు నేడు లేవని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని అమలు చేసి తీరుతామని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోరట్ పల్లి, కోరట్ పల్లి తండా, సుద్దులం, యానంపల్లి, సాంపల్లి, తాండ,లింగ సముద్రం,మిట్టపల్లి, తండాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ దళిత బంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని, నిరుపేద దళితులకు మోసం చేశారని ఆరోపించారు. 2018 ఎన్నికల్లోనూ కుల సంఘాలను బుట్టలో వేసుకోవడానికి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రతి గ్రామానికి ప్రొసీడింగ్ కాపీలు అందజేశారని అన్నారు. ఇచ్చిన ఆ కాపీలకు పనులు ఎక్కడ జరగలేదన్నారు. మరోసారి కుల సంఘాల పేరున ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారని ఎద్దేవాచేశారు. రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్ప రాష్ట్రంగా చేసిన ఘనత బిఆర్ఎస్కే దక్కుతుందని వివరించారు.

అధికారంలోకి రాక ముందు ఎన్నో హామీలు ఇచ్చిన గత పదేళ్లుగా కాలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇవ్వలేదని, రైతులకు సైతం 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయకుండా ఎనిమిది గంటలే సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీ సగం మందికి రుణమాఫీ వచ్చిందని అన్నారు.కాంగ్రెస్ డిక్లరేషన్ లో ప్రకటించిన వాటన్నింటినీ అమలు చేసి తీరుతామన్నారు. బోనాలు,డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అమృత పుర్ గంగాధర్, డిసిసి డెలిగేట్ వెంకటరెడ్డి, ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, ముళ్ళంగి ఎంపిటిసి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, యాదగిరి, మాజీ కో ఆప్షన్ శ్యాం సన్, డిసిసి ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, కర్స మోహన్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు , యువకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ భూపతిరెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన పలువురు యువకులు

నవతెలంగాణ-ఆర్మూర్


కాంగ్రెస్‌లో చేరిన యువకులు

నందిపేట్ మండలం వెల్మల్ గ్రామానికి చెందిన యువకులు 30 మంది పట్టణ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డి అధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

200 మంది కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పట్టణంలో మారుతి నగర్ కాంగ్రెస్ ఆఫీసులో మాజీ మంత్రి నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి షబ్బీర్ అలీ నివాసంలో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆకుల లలిత రాఘవేందర్ ఆధ్వర్యంలో కంఠేశ్వర్ ముదిరాజ్ సంఘం సభ్యులు, చంద్రశేఖర్ కాలనీ మైనార్టీ మహిళలు, ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సభ్యులు, బ్యాంకు రిటైర్డ్ అధికారులు, మొత్తం 200 మంది కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు మద్దతు తెలుపుతున్న వారికి ధన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల సమక్షంలో ఎల్లమ్మగుట్టలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్‌లో సోమవారం చేరారు. బిజెపి నాయకులు, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు, 39వ డివిజన్ మహిళ నాయకురాలు, తదితరులు పార్టీలో చేరారు.

పంచాయతీ రికార్డులు పరిశీలన


రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ - మెండోర

మెండోర మండల పరిధిలోని సావెల్, వెల్గటూర్ గ్రామాల ను ఎంపీడీఓ శ్రీనివాస్ సందర్శించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఆకస్మికంగా తనిఖీ చేసి పంచాయతీ రికార్డులను పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కరించేలా సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీలు రాజు, లత, కారోబార్ క్రిష్ణ పాల్గొన్నారు.

అభద్రతా భావంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు

- జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్
- మండల ముదిరాజ్ సంఘ కార్యవర్గం బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-ధర్పల్లి

మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మచ్చ రఘురామ్ తోపాటు కార్యవర్గ సభ్యులు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మండలకేంద్రస్త్రలోని పెద్దమ్మ ఆలయంలో ముందుగా జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరము జెడ్పిటిసి జగన్ పార్టీలో చేరినవారికి ఖండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.. కొందరు కావాలని అభద్రతా భావంతో పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాస్తవాలు తెలుసుకొని ముందుకు రావాలని అన్నారు. నియోజకవర్గంలో ముదిరాజులు 40 వేల కుటుంబాలు ఉన్నాయని వారందరిని ఆదుకునే దిశగా ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. గంగపుత్రులు లేని గ్రామాల్లో చెరువులపై ముదిరాజ్‌లకు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముదిరాజులకు బిసిడి నుండి బీసీఏలో చేర్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించి వారికి న్యాయం చేస్తామని హామీనిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజారిటీతో గెలిపించుకొని మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు, అలాగే 16 న ఎన్నికల ప్రచారానికి వస్తున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యక్రమానికి నాయకులు,కార్యకర్తలు,అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నల్ల హన్మంత్ రెడ్డి, రాజ్పాల్, మోపాల్, సిరికొండ మండలాల అధ్యక్షులు మొచ్చే శ్రీనివాస్, నారబోయిన శ్రీనివాస్, లొక్కిడి రాములు, లొక్కిడి సంతోష్, కనకం రాజేందర్, మచ్చ రఘురాం, ఆశన్న, గంగాధర్, మండలంలోని ముదిరాజు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కండువాలు వేస్తున్న జడ్పీటీసీ జగన్

భారత జాగృతి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ఆర్మూర్

ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గెలుపు కోసం భారత జాగృతి ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ కు సోమవారం పూజలు నిర్వహించారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గం నుంచి ఆశన్నగారి జీవనన్న 60 వేల మెజారిటీతో హ్యాట్రిక్ గెలుపొందాలని కాంక్షిస్తూ భారత జాగృతి ఆర్మూర్ నియోజకవర్గ కన్వీనర్ మక్కల సాయినాథ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణం లోని పాత బస్టాండు నుంచి నల్ల పోచమ్మ మందిరం వరకు 100 మంది యువకులతో కలిసి బైక్ ర్యాలి నిర్వహించారు. ఆర్మూర్ ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని నల్లపోచమ్మకు మొక్కు ముడిగట్టి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. గెలిచిన వెంటనే నల్లపోచమ్మకు 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుంటామని మక్కల సాయినాథ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పస్క నర్సయ్య, బీఆర్ఎస్ సీనియర్ లీడర్ మోత్కూరి లింగగౌడ్, భారత జాగృతి ఆర్మూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నీరగొండ సాయిలు, భారత జాగృతి ఆర్మూర్ టౌన్ అధ్యక్షులు దండుగుల నాయుడు, దొంకేశ్వర్ మండల అధ్యక్షులు పోగరి సంజీవ్ , ఆర్మూర్ మండల అధ్యక్షులు నవీన్ యాదవ్, యూత్ నాయకులు వరికుప్పల బుమేష్ , అల్లేపు రాకేష్, శరత్, నవీన్ , సాయికుమార్, జాగృతి ముఖ్య నాయకులు జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు లిల్లీపుట్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ రాజులదేవి రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలోనూ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం, హిందీ దివస్, వినాయక చవితి సందర్భంగా చిన్నారులతో మట్టి ప్రతిమలు తయారు చేయించామని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో ముందుండేందుకు కృషి చేస్తూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

26 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

నవతెలంగాణ-ఆర్మూర్

దీపావళి పండగ పేకాట ఆడుతున్న 26 మందిని అరెస్టు చేసి నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు సోమవారం తెలిపారు.వారి వద్ద నుండి 57 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును ఆ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు శక్తి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాల్కొండ, ఆర్మూర్ పట్టణాలతో పాటు మాక్లూర్, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిర్వహిస్తున్న తనిఖీలు, ఇతర కార్యకలాపాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, గట్టి నిఘా కొనసాగించాలని ఈ సందర్భంగా అబ్జర్వర్ సూచించారు. ఆయన వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

రోజుకో పార్టీ మార్చే వ్యక్తులను ఎవరూ నమ్మరు

- మూడోసారి బాజిరెడ్డి గోవర్ధన్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకుంటాం
- ఎంపీపీ, మండల ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రోజుకో పార్టీ మార్చే వ్యక్తులను ఎవరూ నమ్మరని, మూడోసారి బాజిరెడ్డి గోవర్దన్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఎంపీపీ కుంచాల విమల రాజు, మండల ప్రజాప్రతినిధులు అన్నార. మండలంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ కుంచాల విమల రాజు మాట్లాడుతూ ..మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి శనివారం ప్రచారానికి రాగా మండలానికి చెందిన నాయకులు మునిపల్లి సాయి రెడ్డి, మాజీ ఎంపీపీ అనంత్ రెడ్డి, అప్పల రాజన్న, మాజీ సర్పంచ్ కాట్పల్లి నర్సారెడ్డి టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి రేవంత్ రెడ్డి సమక్షంలో చేరినట్టు పత్రికలో వచ్చిందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చి తిరిగి కాంగ్రెస్ లోకి వెళ్లడం సిగ్గుచేటని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ప్రచారంలో పరుష పదజాలంతో దూషించడం సరికాదని హెచ్చరించారు. గత ఎలక్షన్లో ఓడిపోయిన భూపతిరెడ్డి మళ్ళీ ఎన్నకలు రాగానే ప్రజల దగ్గరికి వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బిజెపి కల్లబల్లి మాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవన్న చేసిన అభివృద్ధి పనులు ఆయన్ను గెలిపిస్తాయని అన్నారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ఏం చేశాయని ఓట్లు వేయాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో జడ్పిటిసి తనుజ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముసుకు తిరుపతిరెడ్డి , మండల అధ్యక్షులు నట్ట భోజన్న, మండల కో ఆప్షన్ సభ్యులు బుల్లెట్ అక్బర్ ఖాన్, రైతుబంధు సమన్వయ అధ్యక్షులు డికొండ శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

c m y k

తండాలను జీపీలను చేసింది కేసీఆర్

- ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

మారుమూల గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ అన్నారు. సోమవారం మండలంలోని నల్లమడుగు చిన్న తాండాను ఉదయం సందర్శించారు. అనంతరం గిరిజనులతో తండాలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాల్లో సిసి రోడ్లు, మురికి కాలువలు, మౌలిక వసతులు కల్పించి తాండాలను తీర్చిదిద్దామన్నారు. గిరిజనులకు పోడుపట్టాలిచ్చామని తెలిపారు. గిరిజన తండాల్లో ఇంటింటికి నీరు అందజేస్తున్నామని చెప్పారు. గత పాలకులు గిరిజన తండాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తండాలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని గిరిజనులకు సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు నల్లమడుగు షరీఫ్, సంజీవులు, శ్రీనివాస్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పోలింగ్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

ఎంపీడీవో వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పిట్లం

పోలింగ్ స్టేషన్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ, బొల్లక్‌పల్లి పోలింగ్ స్టేషనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల నిమిత్తం విద్యుత్తు, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల బీఎల్ఓలు, పంచాయితీ సేకరేటరీలకు ఆదేశించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి బ్రహ్మం ఉన్నారు.

బీఆర్ఎస్‌లో యువకులు చేరిక

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని వజ్రఖండి గ్రామంలో గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు సంతోష్, ఎంపిటిసి రామ్‌దాస్ పటేల్, యువ నాయకుడు మనోజ్ ఆధ్వర్యంలో జుక్కల్ ఎమ్మెలే హన్మంత్‌షిండే సమక్షంలో చేరికలు చేపట్టినట్టు సీనియర్ నాయకులు నీలుపటేల్, సాయాగౌడ్, జిల్లాహట్కర్ సంఘం అధ్యక్షులు రామడుగు వెంకట్రావ్ తెలిపారు.

ఉద్యోగ అర్హత సాధించిన వారికి సన్మానం


సన్మానం పొందుతున్న పలువురు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలో పోలీసు ఉద్యోగాలు సాధించిన ముగ్గురు మున్నూరుకాపు, రామారెడ్డి మండలం మున్నూరు కాపు అధ్యక్షుడు కడెం శ్రీకాంత్‌ను మున్నూరు కాపు సంఘం ప్యాట్లబేడ ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్యాట్ల బేడ సంఘం అధ్యక్షులు లక్కాకుల రాజశేఖర్ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగ అర్హత సాధించిన ముగ్గురిని ఆదర్శంగా తీసుకొని, చదువుతున్న ప్రతి ఒక్కరూ కష్టపడి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని సూచించారు. కార్యక్రమంలో నడిపి రాజయ్య, కడెం శ్రీనివాస్, ముప్పిడి ఆశయ, బైరు, కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రవీందర్‌రెడ్డిని గెలిపించండి

- కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి మంజుల


రామారెడ్డి : పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నసురుల్లాబాద్/రామారెడ్డి

బాన్సువాడ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డిని గెలిపించాలని భార్య మంజుల కోరారు. సోమవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని నందుపటేల్ నివాసంలో గ్రామ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ మహిళలతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని అలాగే బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి సతీమణి మంజుల మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని, ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందుపటేల్, యూసుఫ్, మాజీ ఎంపీటీసీ శంకర్, సర్పంచులు అరిగే సాయిలు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మద్దికుంట ఆలయాన్ని దర్శించుకున్న ఏనుగు రవీందర్‌రెడ్డి..

రామారెడ్డి : మండలంలోని మద్దికుంటలో వెలిసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో చైర్మన్ లచ్చిరెడ్డి, ఆలయ పూజారులు ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి, అభిలాష్ స్వామి, నాయకులు నా రెడ్డి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలువురు దళిత యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రానికి చెందిన కొందరు దళిత యువకులు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రెమ్ బాల్‌రాజు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీ పథకాలు దళిత, గిరిజన బలహీన బడుగు వర్గాల వారి అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండడంతో ఆ పథకాలకు ఆకర్షితులై దళిత యువకులు రాములు, సాయిలు, హన్మాండ్లు, సాయిలు, నగేష్, శైలేస్, రాము, బాలు చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో దళిత కుటుంబాలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని అక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ మేనిఫెస్టో వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ నాయక్ ఆధ్వర్యంలో అక్కాపూర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ నాయకత్వంలో చేయి గుర్తుకు ఓటు వేసి రేవంత్ రెడ్డిని కామారెడ్డి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లకు తెలియజేస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నౌసిలాల్ నాయక్, గ్రామ అధ్యక్షులు రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ కురుమ చంద్రం, ఉపాధ్యక్షులు బట్ట దేవయ్య, యూత్ అధ్యక్షులు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామారెడ్డి ఎమ్మెల్యేగా లక్ష పైచిలుకు మెజార్టీతో గెలిపించి కామారెడ్డిని అభివృద్ధి చేసుకుందామని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మద్దికుంటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోడుభూముల సమస్య పరిష్కారం కావాలన్నా, పేదలకు ఇండ్లు నిర్మించాలన్న, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వీర సైనికుల 6 గ్యారంటీలను, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ప్రతి గడపను తట్టాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పెండ్యాల నర్సారెడ్డి, గజ్జల చిన్నరాజు, దుంపల బాలరాజు, బండి ప్రవీణ్, గొల్లపల్లి కిషన్ యాదవ్, దేవాగౌడ్, దుంపల ప్రైమ్, సాకలి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల సమావేశం



నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని గజ్జనాయక్ తండా ఎక్స్‌రోడ్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలచంద్రం సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందని టిపిసిసి రేవంత్ రెడ్డి మాట్లాడటంలో వారి నైజం ఏందో బయటపడిందని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులను మరోసారి మోసం చేస్తారని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రంజిత్, జగదీష్, మహేష్, రాజేశ్వర్‌రెడ్డి, నితీన్, రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కండువాలు కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్ పథకాలపై ప్రజలకు ఆసక్తి

- జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ సంపత్‌గౌడ్

నవతెలంగాణ-లింగంపేట్

ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎదురు గట్ల సంపత్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని లింగంపల్లి, ఎల్లారం, గాంధీనగర్, ముస్తాపూర్, మోతే గ్రామాలలో మండల ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. మోతె గ్రామంలో ప్రజలను గ్రామస్తులను ఉద్దేశించి



మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో ఇలాంటి సంక్షేమ పథకాలు లేవన్నారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్‌ను గెలిపించేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. ఎల్లారెడ్డిలో గులాబీ జెండా ఎగరవేయడం కాయమన్నారు. మండల ప్రజలు రెండోసారి ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. అనంతరం మోతే గ్రామంలో మహిళలు, యువకులు తెలంగాణ పాటలతో ఆటలాడి సందడి చేశారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దివిటి రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని తగ్గేల్లి గ్రామానికి చెందిన సిరిగిరి దేవురావు, అగ్గోళ్ల మల్లేష్ సోమవారం కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి బీఆర్ఎస్ ముఖ్య నేత బుద్దె రాజేశ్వర్ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ, ఏఎంసీ వైస్ చైర్మెన్ షకీల్, దేవేందర్ తదితరులున్నారు.

c
m
y
k

ప్రత్యేక మేనిఫెస్టోతో బోధన్ అభివృద్ధికి కృషి చేస్తా

- బోధన్‌ను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- పదేండ్ల పాలనలో ప్రజల కనీస అవసరాలు తీర్చలే
- ఓటర్లు బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించాలి
- బోధన్ బీఎస్పీ అభ్యర్థి ఎం.అమర్‌నాథ్ బాబు



మాట్లాడుతున్న అమర్‌నాథ్‌బాబు

నవతెలంగాణ-బోధన్

బోధన్ అభివృద్ధికి బహుజన సమాజ్ పార్టీ అమలు చేసే మేనిఫెస్టోతో పాటు స్థానిక అవసరాల దృష్ట్యా ప్రత్యేక మేనిఫెస్టోను అమలు చేసి బోధన్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బహుజన సమాజ్ పార్టీ బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మలనేని అమర్‌నాథ్ బాబు అన్నారు. ఎన్నికల నేపథ్యంలో బోధన్ నియోజకవర్గ అభివృద్ధిపై తాను చేపట్టే విధానంపై ఆయన నవతెలంగాణ ప్రతినిధితో సోమవారం ప్రత్యేకంగా మాట్లాడారు.

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు అవినీతిపరులకు ఓటు వేసి దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. నేటి రాజకీయాలు సంపన్నవర్గాలకు కార్పొరేట్ల మాఫియాలో చేతుల్లో వెళ్లాయని కావున బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందాలంటే బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలకు సముచిత గౌరవం, చైతన్యవంతులు చేయడమే తన లక్ష్యమన్నారు. తాను నాలుగు దశాబ్దాల కాలంలో రాజకీయంగా ప్రజల మధ్యలో ఉన్నానని నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తున్నానని తన ప్రతి శ్రమ ప్రతిక్షణం నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడాలన్నదే తన సంకల్పమన్నారు. అభివృద్ధికి అవసరమైన అన్ని వనరులు, వసతులు బోధన్ నియోజకవర్గంలో ఉన్నాయని, కావున బోధన్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. మన ఆత్మగౌరవం నిలబడాలంటే, సమాజంలో సగర్వంగా ముందుకు వెళ్లాలంటే రాజ్యాంగ ఫలాలు ప్రజలకు చేరాలనే తన ఆశయమని పేర్కొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న అమర్‌నాథ్‌బాబు

బోధన్ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు..

బోధన్ ఎమ్మెల్యేలుగా ఎంతమంది ఎన్నికైన బోధన్ పరిస్థితులు మారలేదని ఆయన అన్నారు. బోధన్ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు సాగునీరు ఇతర జిల్లాలకు పారుతున్నందున, మన జిల్లాకు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. కావున శ్రీరాంసాగర్ నీళ్లు జిల్లాకు అందించాలన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి బోధన్ నియోజవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరందాలని, బి-28 కెనాల్‌కు మరో సమాంతర కెనాల్ నిర్మించాలన్నారు. ఆలీసాగర్ లిఫ్ట్ పరిధిలో బీ-46 కెనాల్ తీసుకురావాలని, నిజాం చెక్కర కర్మకారాలు పునరుద్ధరించాలని లేదా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పడం చేయాలని చెప్పారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం, ఎన్టీపీసీ విద్యుత్ పరిశ్రమ ఏర్పాటుకు కృషి, రాష్ట్ర ప్రణాళికతో పాటు నియోజకవర్గానికి ప్రత్యేకమైన మేనిఫెస్టో అమలు చేస్తామన్నారు. జిల్లా, నియోజకవర్గం, గ్రామ సంక్షేమానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడం, నీతివంతమైన జవాబుదారి పాలన కలిగి ఉండడం, పెట్టుబడికి భరోసా ఉండేలా పంటల బీమా తీసుకురావడం, నియోజకవర్గంలో వృత్తి నైపుణ్య కేంద్రం ఏర్పాటు చేయడం, వ్యక్తిత్వ వికాసం ప్రాతిపాదికన నిర్బంధ విద్య అమలు చేయడం, ఉచిత వైద్యం లేదా అందరికీ వైద్యం, బీమా సదుపాయాలు కల్పించడం, జాతీయ సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తూ తద్వారా రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ సక్రమంగా జరగడం, బోధన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీతో పాటు తదితర అభివృద్ధి పనులకు తన వంతు కృషి చేస్తానన్నారు.

భవిష్యత్తు ప్రయోజనాలు..

నిజాంసాగర్ ఆయకట్టు విస్తరణ చేపట్టాలని తద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని, ఆలీసాగర్, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ వచ్చిన తర్వాత లక్ష ఎకరాల సాగునీటి ఆయకట్టు తగ్గిందని అన్నారు. నిజాంసాగర్ ఆయకట్టు విస్తరణ చేపడితే దాదాపుగా 50,000 ఎకరాలకు సాగునీరు అందించవచ్చని అన్నారు. డీ-46 కెనాల్‌ను ఆలీసాగర్ లిఫ్టు పరిధిలో తేవాలని తద్వారా 25000 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కాలువ విస్తరణ చేయాలని దాంతో ఇతర జిల్లాలకు కలిగే ప్రయోజనాలు కాకుండా మన జిల్లాకు సాగునీరు అందుతాయని అన్నారు. మరో దఫా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని బోధన్ ఎమ్మెల్యేగా నిలబెట్టి గెలిపించే బాధ్యత తీసుకుంటానని, అలాగే బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ముఖ్యమంత్రిగా చూడాలనేదే తన ధ్యేయమన్నారు. వారసత్వ రాజకీయాలకు తాను వ్యతిరేకినని అలాంటివి మంచిది కాదన్నారు. ప్రతి రెండు టర్మ్‌లకు రిజర్వేషన్లు మార్చి అన్ని వర్గాలకు ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బీఎస్పీ మేనిఫెస్టో..

రాష్ట్ర ప్రయోజనాల కోసం బహుజన్ సమాజ్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం 37 పథకాలతో సరికొత్త మేనిఫెస్టోని ప్రకటించిందని తెలిపారు. అందులో బహుజన్ ఉద్యోగ భరోసా, కాన్షీరాం ఆయుష్మాన్ పథకం, బెల్లి లలిత కమ్యూనిటీ హెల్త్ ఇన్షియేటివ్ పథకం, రైతన్న చేయూత, నూరేళ్ల ఆరోగ్య శ్రీ ధీమా, 25 వేల కోట్లతో ఆరోగ్య బడ్జెట్ ఏర్పాటు, కమ్యూనిటీ కల్చర్ కనెక్ట్ పథకం, బహుజన్ మహిళా భరోసా పథకం, బహుజన్ రైతు భరోసా పథకం, గ్రీన్ కార్డు ఏర్పాటు, బ్లూ జాబ్ కార్డు పథకం, సంగం లక్ష్మీబాయి నారీ క్రాంతి పథకం, దుర్గాబాయి దేశ్ముఖ్ పథకం, బ్లూ బామక్స్ నెట్వర్క్, చిట్యాల ఐలమ్మ డిగ్నిటీ పథకం, మహిళా రైతు క్రాంతి పథకం, పూర్ణ - ఆనంద్ క్రీడా స్ఫూర్తి, కాన్షీరాం విద్యార్థి యువజన నాయకులు పథకం, ఉద్యోగ అవకాశ హక్కు చట్టం, పూలే విద్యా భరోసా, శ్రీకాంత్ చారి ఉద్యోగ హామీ, పండుగ సాయన్న నవచేతన యువ సంఘాలు, బహుజన్ భరోసా, ఝల్కారి భాయ్ మహిళా సంఘం, జాంబవ స్టూడెంట్ స్పార్క్ సెంటర్ల ఏర్పాటు, బహుజన్ యువ భరోసా, బహుజన్ ఆరోగ్య భరోసా, మానసిక చిట్యాల ఐలమ్మ ఆరోగ్య పథకం, దైవిక భరోసా, తెలంగాణ గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, సుద్దాల హనుమంతు జానపద జ్యోతి, బహుజన్ గ్రామ దేవత బోర్డ్, ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడం, బహుజన్ సంస్కృతి మైనార్టీలు భరోసా, సంగం లక్ష్మీబాయి శ్రామిక మహిళా పథకం, హోంగార్డులకు భరోసా లాంటి వినూత్న పథకాలను బహుజన సమాజ్ పార్టీ తన మేనిఫెస్టోలో పొందుపరిచిందని ఆయన వివరించారు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు

- కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్



ప్రచారంలో మాట్లాడుతున్న మదన్మోహన్

నవతెలంగాణ-లింగంపేట్

అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌రావు ప్రజలకు హామీ ఇచ్చారు. సోమవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని వదులపర్తి, గోలిలింగాల, వాడి, నాగిరెడ్డిపేట్, చినూరు గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వదలపర్తి గ్రామస్తులు మహిళలు డప్పు సప్పులతో స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆరు గ్యారెంటీలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు.

వాడి సర్పంచ్ పాలకవర్గ సభ్యుల చేరిక

నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి సర్పంచ్ అనుష పర్వతరావు, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు మేలు జరగలేదన్నారు. అందుకే స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మండలంలోని మాల మహానాడు నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు శ్రీకాంత్ అబ్బోల్ల, మండల ఉపాధ్యక్షులు గైని కిరణ్ మాట్లాడుతూ.. శనివారం హైదరాబాద్‌లో జరిగిన విశ్వరూప మహాసభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ చేపడతానని దళితుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేయడం వెంటనే మానుకోవాలని వారు సూచించారు.

ఎస్సీ వర్గీకరణ అంశంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టివేసిన అంశాన్ని వారు గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ చేపడతామన్న చంద్రబాబు నాయుడు రాజకీయంగా భూస్థాపితం చేశామని, బీజేపీ ప్రభుత్వం సైతం ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకున్న రాబోవు ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కల సంతోష్, యూత్ జిల్లా ఉపాధ్యక్షులు గైని కిరణ్, డివిజన్ నాయకులు సిద్ధ సాయిలు, రాందాస్, లోక కృష్ణ, డైరీ సాయిలు, సిద్ధ పోశెట్టి, ఎల్.గంగాధర్, పోశెట్టి, దేవేందర్, ప్రకాష్, రమేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రచార జోరు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అన్ని గ్రామాల్లో అన్ని పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. మరికొందరు ఉదయం ఒక పార్టీ.. సాయంత్రం మరో పార్టీలో చేరుతూ ఆసక్తి రేపుతున్నారు. ప్రచారం చేసే నాయకులకు ఓటర్ నాడిని గుర్తు పట్టలేక అయోమయంలో పడుతున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నేనంటే నేనంటూ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. బి.ఆర్.ఎస్, కాంగ్రెస్, బిజెపిలతో పాటు బీఎస్పీ కూడా ప్రచారంలో దూసుకుపోతుంది. ఈ నెల 15వ తేదీన ఎల్లారెడ్డిలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఉన్నందున బిఆర్ఎస్ నాయకులు ఆ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

దీపావళి సంబురాలు

నవతెలంగాణ-పిట్లం/లింగంపేట్/రామారెడ్డి



దీపావళి పండుగను కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం లక్ష్మిపూజ చేపట్టి.. టపాసులు పేల్చారు. సోమవారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపెద్దా తేడాలేకుండా ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటిల్లిపాది ఒకచోట చేరి టపాసులు పేల్చి ఆనందోత్సవాలతో మిఠాయిలు పంచారు. పండుగ నేపథ్యంలో దివ్యలోగిల్లు వెలుగు కాంతులతో విరాజిల్లాయి. పిట్లం, లింగంపేట్, రామారెడ్డి తదితర మండలాల్లో పండుగను ఘనంగా చేపట్టారు.

ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై నేరుగా ఫిర్యాదులు చేయవచ్చు

- బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు తాన్యాసింగ్

నవతెలంగాణ-బోధన్

బోధన్, బాన్సువాడ శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల వ్యయ అంశాలపై తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఎన్నికల వ్యయ పరిశీలకులు తాన్యాసింగ్, ఐఏ అండ్ ఏఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పై రెండు సెగ్మెంట్లలో ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలతో ముడిపడిన ఏ విషయమైనా తన దృష్టికి తీసుకురావచ్చని ప్రజలకు సూచించారు. సెలవు దినాలలో మినహాయించి మిగతా అన్ని దినాలలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు తాను బోధన్ పట్టణంలోని ఇరిగేషన్ గెస్ట్‌హౌస్‌లో అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు తనకు నేరుగా కలిసి బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేయవచ్చని, సలహాలు, సూచనలు అందించవచ్చని పరిశీలకురాలు సూచించారు. నేరుగా కలిసేందుకు వీలుపడని వారు సెల్: 8332021892కు ఫోన్‌చేసి ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

c m y k